గౌరవ న్యాయమూర్తి శ్రీ రాజా ఎలాంగో

క్రిమినల్ అప్పీల్ నంబర్లు 159/2008

**తీర్పు:-**

Iవ అడిషనల్ సెషన్స్ జడ్జ్, వరంగల్ తేదీ: 31-01-2008 న ఎస్.సి.నెం.2/2003 లో నార్కోటిక్స్ డ్రగ్స్ అండ్ సైకో ట్రోపిక్ సబ్స్టెన్సెస్ చట్టం, సెక్షన్ 8(సి) ఆర్/డబ్ల్యు క్రింద అప్పీలుదారులను దోషులుగా నిర్ధారిస్తూ చేసిన నేరానికి ప్రతి ఒక్కరికీ పదెండ్ల కఠిన కారాగార శిక్ష మరియు ఒక్కక్కరు రూ. 1,00,000/- ల జరిమానా చెల్లించాలని లేని యెడల మూడు సంవత్సరాల జైలు శిక్ష అనుభవించాలని సెషన్స్ జడ్జ్ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఎ1, ఎ2 & ఎ4 నుండి ఎ10 వరకు ఈ క్రిమినల్ అప్పీలును దాఖలు చేశారు.

కొంత సమయం వాదించిన తర్వాత, ట్రయల్ కోర్ట్ విధించిన నేరారోపనలో జోక్యం చేసుకునేందుకు ఈ కోర్ట్ మొగ్గు చూపలేదు కాబట్టి, అప్పీలుదారుల తరపు న్యాయవాది తన వాదనలను జైలు శిక్ష మరియు జరిమానా మొత్తంల మేరకు మాత్రమే పరిమితం చేస్తూ ఈ కేసు యొక్క పరిస్థితుల దృష్ట్యా జైలు శిక్ష మరియు జరిమానా మొత్తం లను తగ్గించాలని అభ్యర్దించాడు.

ట్రయల్ కోర్ట్ విధించిన నేరారోపణలో జోక్యం చేసుకోవడానికి ఎటువంటి అభ్యర్దనలు/కారణాలు కనుగొనబడలేదు. కాబట్టి ఈ కోర్ట్ ట్రయల్ కోర్ట్ విదించిన నేరారోపణలో జోక్యం చేసుకోవడానికి మొగ్గు చూపలేదు. కానీ నేరం యొక్క స్వభావాన్ని పరిగణిస్తూ మరియు అప్పీలుదారులు ఇప్పటికే జైలులో

గణననీయమైన కాలం అనుభవిచినందున, శిక్షా కాలాన్ని తగ్గించుటకు ఈ కోర్ట్ మొగ్గు చూపింది.

ఫలితంగా, Iవ అడిషనల్ సెషన్స్ జడ్జ్, వరంగల్ తేదీ : 31-01-2008 న ఎస్.సి.నెం.2/2003 లో నార్కోటిక్స్ డ్రగ్స్ అండ్ సైకో ట్రోపిక్ సబ్స్టెన్సెస్ చట్టం, సెక్షన్ 8(సి) ఆర్/డబ్ల్యు క్రింద చేసిన నేరానికి గాను అప్పేలుదారులు ఎ1, ఎ2 & ఎ4 నుండి ఎ10 లపై మోపబడిన నేరారోపణ ఇక్కడ ధృవీకరించబడింది, కానీ అప్పీలుదారులపై విధించిన పదేండ్ల కఠిన కారాగార శిక్షను ఇప్పటికే వారు అనుభవించిన కాలానిగా సవరించారు.

అప్పీలుదారుల్లో ప్రతి ఒక్కరిపై విధించిన జరిమానా మొత్తం రూ.1,00,000/- లను ప్రతి ఒక్కరికీ రూ.5,000/- లకు తగ్గించబడింది, 24-10-2016 న లేదా అంతకముందు చెల్లించబడాలి లేని యెడల ఆరు నెలల సాధారణ జైలు శిక్ష ను అనుభవించాలి.

దీని ప్రకారం, క్రిమినల్ అప్పీలు పాక్షికంగా అనుమతించబడింది.

ఈ అప్పీలులో దాఖలు చేయబడిన ఇతరత్రా పిటిషన్లు ఏవైనా ఉంటే అవి మూసివేయబడతాయి.

___________________

**న్యాయమూర్తి రాజ ఇలాంగో**

**09.08.2016**